గంభీరావుపేట: విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు అందిస్తున్న సెస్ డైరెక్టర్ నారాయణరావు, నేతలు

వీర్నపల్లి: ప్యాడ్, పెన్నులు అందించిన అనంతరం విద్యార్థులతో జడ్పీటీసీ కళావతి

'గిఫ్ట్ ఏ స్మైల్'

- 'పది' విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవతో అందించిన బీఆర్ఎస్ శ్రేణులు
- ఉత్తమ ఫలితాలు సాధించాలని పిలుపు

ఎల్లారెడ్డిపేట: బొప్పాపూర్‌లో విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు అందిస్తున్న నాయకులు

పదో తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు కష్టపడి చదివి వార్షిక పరీక్షలు రాయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆకాంక్షించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించాలని పార్టీ శ్రేణులను ఆదేశించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు సోమవారం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. భయంవీడి పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

– ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ముస్తాబాద్/వీర్నపల్లి, ఫిబ్రవరి 26

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బొప్పాపూర్, అల్మాస్‌పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఇల్లెందుల గీతాంజలి, సింగారపు మధు, హెచ్ఎం కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

● గంభీరావుపేట మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల్లో 478మంది పదో తరగతి విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, నాయకులు పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, నాయకులు మోతె రాజిరెడ్డి, గంధ్యాడపు రాజు, కమ్మరి రాజారాం, నాగరాజుగౌడ్, ఎర్ర రామాంజగౌడ్, వెంకటేశ్‌గౌడ్, గౌసొద్దీన్, జోగు రాజయ్య, చింతల సంజీవ్, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ముస్తాబాద్ మండలంలోని ఆవునూర్, బంధనకల్, నామాపూర్‌తోపాటు పలు గ్రామాల్లోని పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు, పట్టణాధ్యక్షుడు నర్సింహారెడ్డి, యువజన విభాగం మండలాధ్యక్షుడు శీలం స్వామి , సీనియర్ నాయకులు చెవుల మల్లేశం, గూడూరి భరత్, శ్రీనివాస్‌రెడ్డి, మెంగని మనోహర్, కంచెం నర్సింలు, డీ రాజు, తాళ్ల రాజు, బండి ఎల్లం, జల భిక్షపతి, డీ బాలయ్య, పూస బాలయ్య, గుండవేని సతీశ్, బీఆర్ఎస్వీ నాయకులు నవాజ్ ప్రశాంత్, గుణశేఖర్, భాను, ఆదిల్, నవీన్, తదితరులు ఉన్నారు.

● వీర్నపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు, పరీక్షా ప్యాడ్లను జడ్పీటీసీ గుగులోత్ కళావతి అందించారు. విద్యార్థులకు ప్యాడ్లు పంపించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మాడ్గుల మల్లేశం, ఎంపీటీసీ మల్లారపు అరుణ్, బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ సురేశ్‌నాయక్, మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్, నాయకులు ఉస్మాన్, భగవంతం, ఉపాధ్యాయుడు కదిరె శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ముస్తాబాద్: పరీక్షా ప్యాడ్లు అందుకున్న విద్యార్థులతో టీచర్లు, నాయకులు

ఇంటర్ ఎగ్జామ్స్ రేపటి నుంచే ..

● జిల్లా వ్యాప్తంగా 18సెంటర్లు ● కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి ● జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మోహన్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 26 (నమస్తే తెలంగాణ): ఇంటర్మీడియట్ పరీక్షలను ఈ నెల 28నుంచి మార్చి 19 వరకు నిర్వహించేందుకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఫస్టియర్‌లో 4,609 మంది, సెకండియర్‌లో 3,934మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

జిల్లా కేంద్రంలోని ఓ సెంటర్‌లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు (ఫైల్)

ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలివే..

ఇంటర్మీడియట్ పరీక్షల కోసం ప్రభుత్వం జిల్లాలో 18 కేంద్రాలను ఏర్పాటు చేసింది. సిరిసిల్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాల(బాలురు), సెస్ జూనియర్ కళాశాల (బాలికల), కోనరావుపేట, ఇల్లంతకుంట, వేములవాడ, చందుర్తి, రుద్రంగి, గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేటలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి టీఎస్‌డబ్ల్యూ ఆర్ఎస్ జూనియర్ కళాశాల (బాలికలు), సిరిసిల్లలో ప్రైవేట్ కళాశాలలు శ్రీకృష్ణదేవరాయ, సాయిశ్రీ (అనంతనగర్), సహస్ర జూనియర్ కళాశాల, వేములవాడలో పవిత్ర జూనియర్ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాల, సుమిత్రశ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల, ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి రాచర్ల జూనియర్ కళాశాలల్లో సెంటర్లను ఏర్పాట్లు చేశారు. కేంద్రాల వద్ద పోలీసులు 144సెక్షన్ అమలు చేయనున్నారు. కేంద్రాలకు వంద మీటర్ల పరిధిలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఇద్దరు డీఈసీలు, ఏడుగురు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్‌లు, ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, ముగ్గురు కస్టోడీయన్స్‌ను నియమించారు.

ఒత్తిడిని దూరం చేసేందుకు టెలీమానస్

పరీక్షలు రాసే విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని, ఆందోళన, భయాన్ని దూరం చేసేందుకు టెలీమానస్ అనే కార్యక్రమాన్ని యంత్రాంగం చేపట్టింది. ఇందుకోసం రెండు టోల్ ఫ్రీ నంబర్లను (14416, 1800914416) తోపాటు హెల్ప్‌లైన్ కేంద్రం నంబర్‌ను 944059995 ఏర్పాటు చేసింది.

పకడ్బందీ ఏర్పాట్లు చేశాం

ఇంటర్మీడియట్ పరీక్షల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలి. ఆందోళన చెందకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి. కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుంది.

– మోహన్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

● ప్రణాళికతో చదవండి ● విద్యార్థుల అవగాహన సదస్సులో ఎస్పీ అఖిల్‌మహాజన్

మాట్లాడుతున్న ఎస్పీ అఖిల్‌మహాజన్

ముస్తాబాద్ ఫిబ్రవరి 26: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, ప్రతిఒక్కరూ క్రమశిక్షణ, పట్టుదల, ప్రణాళికతో కష్టపడి చదవాలని ఎస్పీ అఖిల్‌మహజన్ సూచించారు. పోలీసులు మీ కోసం కార్యక్రమంలో భాగంగా సోమవారం ముస్తాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్‌లో అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి మెడిటేషన్, యోగ చేయాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. హార్డ్‌వర్క్ చేస్తేనే ఉన్నతస్థాయికి చేరుకుంటామని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో వదిలేయకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలన్నారు. గొప్ప స్థాయిలో ఉన్నవారంతా యావరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని గుర్తు చేశారు. మత్తు పదార్థాలు, సెల్‌ఫోన్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. తర్వాత విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, వాటర్‌బాటిళ్లు అందజేశారు. విద్యార్థులు భయంవీడి పరీక్షలు రాయాలని సైకాలజిస్టులు స్వామి, శ్రీనివాస్, ప్రవీణ్ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఎస్పీ భీమ్‌శర్మ, సీఐ సదన్‌కుమార్, ఎస్ఐ శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All
PLOT FOR SALE
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నేడు బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం

వేములవాడ/ వేములవాడ రూరల్, ఫిబ్రవరి 26: వేములవాడ పట్టణంలోని మహారాజ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం నిర్వహించే బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనర్సింహారావు అధ్యక్షతన నిర్వహించే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండలాధ్యక్షుడు గొస్కుల రవి, జడ్పీటీసీ మ్యాకల రవి పిలుపునిచ్చారు. సమావేశానికి మాజీ ఎంపీ వినోద్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ హాజరవుతారని చెప్పారు. వేములవాడ, వేములవాడ రూరల్ మండలాల ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

చెత్త రోడ్లపై వేస్తే చర్యలు

సిరిసిల్ల టౌన్, ఫిబ్రవరి 26: రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ హెచ్చరించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించగా, చైర్పర్సన్ హాజరయ్యారు. పెద్దబజార్ ప్రాంతంలోని దుకాణాదారులు, వ్యాపారులతో ఆమె మాట్లాడారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో పకడ్బందీగా పారిశుధ్య పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. వ్యాపార సముదాయాల ముందు నిర్వాహకులు చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇక్కడ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్‌గౌడ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఉమర్, తదితరులు ఉన్నారు.

మహాశివరాత్రి జాతరకు ఏర్పాట్లు

● ₹14.80లక్షలు కేటాయింపు
● కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ మాధవి

మాట్లాడుతున్న చైర్పర్సన్ మాధవి

వేములవాడ, ఫిబ్రవరి 26: మహా శివరాత్రి జాతరలో భక్తులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ₹14.80 లక్షలతో ఏర్పాట్లు చేపడుతున్నామని మున్సిపల్ చైర్పర్సన్ రామతీర్థపు మాధవి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మాధవి అధ్యక్షతన సాధారణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, జాతరలో శానిటేషన్ నిర్వహణ, పలు కూడళ్లలో విద్యుద్దీపాలు, నీటి సరఫరా కోసం ₹14.80లక్షలు కేటాయించామని తెలిపారు. పట్టణంలోని గంగమ్మతల్లి పార్కు వద్ద, మొదటి బైపాస్ రహదారిలో రెండు చోట్ల ₹25లక్షలతో మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు తీర్మానించామని తెలిపారు. వేసవికాలం సమీసిస్తున్నందున నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు ప్రస్తుతం ₹5లక్షలు కేటాయించామని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం చుట్టూ దుకాణాలు ఏర్పాటు చేసుకోవడమే కాకుండా పరిసరాలు కళావిహీనంగా ఉన్నాయని కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి రామ్‌చందర్ సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ₹30లక్షలతో కూడలి సుందరీకరణ చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి కలెక్టర్ ఆమోదానికి పంపినట్లు చైర్పర్సన్ సమాధానం చెప్పారు. సమావేశంలో కమిషనర్ అన్వేశ్, మేనేజర్ సంపత్‌రెడ్డి, ఏఈలు నరసింహస్వామి, నర్మద, కౌన్సిలర్లు రెండుమిద్దెల జయ, నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, జడల లక్ష్మి, నీలం కళ్యాణి, జోగిని శంకర్, కందుల శ్రీలత, సిరిగిరి రామచందర్, యాచమనేని శ్రీనివాసరావు, గడ్డమీది లావణ్య, బింగి మహేశ్, తిరుమల్ రెడ్డి కవితారెడ్డి, చింతపంటి దివ్య, కుమ్మరి శిరీష, రేగుల సంతోష్‌బాబు, నరాల శేఖర్, ఇప్పపూల అజయ్, అన్నారం ఉమారాణి, గూడూరు లక్ష్మి, మహేశ్, కోఆప్షన్ సభ్యురాలు సువర్ణ పాల్గొన్నారు.

డీపీఆర్వో, ఏడీకి సన్మానం

కలెక్టరేట్, ఫిబ్రవరి 26: డీపీఆర్వో వంగరి శ్రీధర్, హైదరాబాద్ కమిషనర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన ఏడీగా మామిండ్ల దశరథంను సాంస్కృతిక కళాకారులు సోమవారం కలెక్టరేట్‌లోని డీపీఆర్వో కార్యాలయంలో సన్మానించారు. ఇక్కడ సాంస్కృతిక సారథి టీమ్ లీడ ర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవ య్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝా న్సీ, అంతడుపుల లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష ఉన్నారు

రంగనాయకసాగర్ నుంచి నీళ్లవ్వండి

జిల్లెల్లలో ప్రజాప్రతినిధులు, రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ వెంకటలక్ష్మి, అధికారులు

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 26: రంగనాయకసాగర్ నుంచి జిల్లెల్లలోని పెద్ద చెరువులోకి నీళ్లు ఇవ్వాలని సోమవారం జిల్లెల్ల గ్రామ రైతులు, ప్రజాప్రతినిధులు ప్రజావాణిలో కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేశారు. గతేడాది కాలువ ద్వారా మాజీ మంత్రి కేటీఆర్ సహకారంతో నీళ్లు వచ్చాయని తెలిపారు. కాలువ జిల్లెల్ల పెద్ద చెరువులోకి వెళ్లేందుకు కొంత మందికి పేమెంట్ జరిగిందని, మరికొందరికి కాలేదని తెలిపారు. అబ్బాడి మల్లయ్య, అబ్బాడి చంద్రయ్యకు ల్యాంగ్ అక్యువేషన్ పేమెంట్ ఇస్తే పెద్ద చెరువులోకి నీళ్లు వస్తాయని, తద్వారా ఆయకట్టు రైతులకు మేలు జరుగుతుందన్నారు. గతేడాది విఠలాపురం, గుర్రాలగొంది, మాటిండ్ల, గోపాల్‌పూర్ నుంచి ప్రత్యేకంగా కాలువ ద్వారా పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం అందించి నీళ్లు తీసుకువచ్చినట్లు తెలిపారు. సదరు పనులు పూర్తి కావడానికి చాలా సమయం పట్టే అవకాశం ఉన్నదని, సంబంధిత కాలువల భూముల పరిహారం రైతులకు అందిస్తే జిల్లెల్లలోని పెద్ద చెరువు, పటాన్‌చెరువు, మల్లాపూర్ చెరువు, సారంపల్లి ఎల్లమ్మ చెరువుల నింపవచ్చన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించి విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు తహసీల్దార్ వెంకటలక్ష్మి అధికారులు జిల్లెల్లకు వెళ్లారు. పెద్ద చెరువు, కాలువతోపాటు భూములు కోల్పోయిన రైతులతో మాట్లాడి వివరాలను సేకరించారు. ఇక్కడ మాట్ల మధు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావు, నాయకులు అబ్బాడి అనిల్‌రెడ్డి, సతీశ్‌రెడ్డి, కొమ్మటి రాజిరెడ్డి, చెట్టు శ్రీను, బెల్లం వినోద్, భాగయ్య, అఫ్రోజ్ ఉన్నారు.

దరఖాస్తులు పరిష్కరించాలి: కలెక్టర్

కలెక్టరేట్, ఫిబ్రవరి 26: ప్రజావాణికి వచ్చే అర్జీలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 29దరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జడ్పీ సీఈవో ఉమారాణి, డీఆర్డీవో శేషాద్రి, డీపీవో వీరబుచ్చయ్య, అధికారులు ఉన్నారు.

28న మహాధర్నాను విజయవంతం చేయాలి

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 26: వస్త్ర పరిశ్రమలో కార్మికులు, ఆసాములకు ఉపాధి కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 28న చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని తంగళ్లపల్లి ఆసాముల సంఘ అధ్యక్షుడు గొనె పరశురాములు, పవర్‌లూం వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడ కుడిక్యాల కనకయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం తంగళ్లపల్లిలో ఆసాములు,కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వస్త్ర పరిశ్రమలో పని చేస్తున్న కార్మికులకు మూడు నెలలు నుంచి ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం బతుకమ్మ చీరెల ఆర్డర్లు ఇవ్వడం లేదని, యారన్ సబ్సిడీ, బతుకమ్మ చీరెల బకాయిలు విడుదల చేయడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో గోరంతల రాజమల్లు, సిరిపురం రమేశ్, ఎక్కల్ దేవి శంకర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.జి.రావు (రుక్మిణి గోవిందా రావు ఎడ్యుకేషనల్ ట్రస్ట్)
ప్రవేశ ప్రకటన
10వ తరగతి తరువాత పేద మరియు మెరిట్ కలిగిన విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ కోచింగ్ ఇస్తూ ఇంటర్ పూర్తయ్యే వరకు హాస్టల్ వసతి (అబ్బాయిలు కి మాత్రమే 2024-25) వృత్తివిద్య మరియు ఆపై చదువులకు ప్రొఫెషనల్ Courses (NEET, IIT- JEE, CAT, GATE, Civil Services Exams) అర్హత కలిగిన విద్యార్థులకు సహకారం అందించబడుతుంది. గత రెండు దశాబ్దాల నుండి విద్యారంగం లో విశేష అనుభవం గడించి వేలాది మంది విద్యార్థులకు జీవితాన్ని ఇచ్చిన శ్రీ బొంత నర్సింగ్ రావు గారు పేద విద్యార్థుల బంగారు భవిష్యత్ కోసం మంచి ప్రణాళిక ను రూపొందించారు. రిజిస్ట్రేషన్ కొరకు చివరి తేదీ 05.04.2024. Ph.No.9154989737, Email: rget@suryaglobalschool.com కింది లింక్ ద్వారా https://forms.gle/okDfphhDNNACZUxi6 సంప్రదించి వివరాలు నమోదు చేసుకోండి. అర్హత కలిగిన వారికి ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపిక చెయ్యబడును. ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి.
Sd/- Chairman, RG Rao Educational Trust, Hyderabad.

నేడు విద్యుత్ అంతరాయం

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 26: సోమారం పేటలోని 33కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

పోటెత్తిన భక్తజనం

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 26: వేములవాడ రాజన్న క్షేత్రానికి సోమవారం భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. దీంతో అనుబంధ దేవాలయాలైన శ్రీ భీమేశ్వరాలయం, బద్ది పోచమ్మ, నగరేశ్వరాలయాలతోపాటు ఆలయ ప్రధాన వీధులు, పరిసరాలు కళకళలాడాయి. భక్తులు ధర్మగుండంలో స్నానాలు ఆచరించి, తలనీలాలు సమర్పించి, కోడెమొక్కు చెల్లించుకున్నారు. సుమారు 35వేలకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. రాజన్నకు దాదాపు ₹23లక్షలకు పైగా ఆదాయం సమకూరిందని అధికారులు వెల్లడించారు. కాగా, స్వామివారిని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ వివేక్ జైస్వాల్ దర్శించుకున్నారు.

రుద్రంగికి గోదావరి జలాలు

రుద్రంగి, ఫిబ్రవరి 26: రుద్రంగి గండి వేంకటేశ్వర ఆలయం నుంచి కాలువ ద్వారా గోదావరి జలాలను నాగారం చెరువులోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు గోదావరి జలాలకు పూజలు చేశారు. ఇక్కడ ఇరిగేషన్ ఈఈ సంతుప్రకాశ్, ఏఈ గంగాధర్ ఉన్నారు.

డైరెక్టర్ మృతితో బొప్పాపూర్‌లో విషాదం

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 26 : కన్నడ డైరెక్టర్ చిదుగు రవిగౌడ్(35) బ్రెయిన్ స్ట్రోక్‌తో సోమవారం హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో మృతి చెందడంతో ఆయన స్వగ్రామమైన ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానికులు అందించిన వివరాల ప్రకారం.. బొప్పాపూర్‌కు చెందిన చిదుగు కిషన్‌గౌడ్–విజయ దంపతులకు రాజేశ్, రవి, సుధారాణి సంతానం ఉండగా కిషన్ గౌడ్ భార్య విజయ 1993లో అనారోగ్యంతో మృతి చెందింది. కూతురు సుధారాణి అదే ఏడాది కుటుంబ కలహాల కారణంగా ఆత్మహత్య చేసుకున్నది. దీంతో మనస్తాపం చెందిన కిషన్‌గౌడ్ ఇద్దరు కొడుకులతో కలిసి హైదరాబాద్ వెళ్లిపోగా, అప్పటి నుంచి అతడి చిన్నకొడుకు రవిగౌడ్ సినీ రంగంలో రాణించాలని ప్రయత్నాలు మొదలు పెట్టాడు. హైదరాబాద్, చెన్నై, ముంబై, బెంగుళూరులో పనిచేశాడు. దర్శకుడు పూరీ జగన్నాథ్ స్ఫూర్తితో సినిమాలపై మక్కువ పెంచుకుని అసోషియేట్ డైరెక్టర్‌గా ఎదిగి కర్ణాటక చిత్ర రంగంలో అడుగుపెట్టి కొంత కాలం బెంగళూరులో ఉన్నాడు. 2021లో కన్నడ హీరో కన్నడ ప్రభాకర్ కొడుకు వినోద్ ప్రభాకర్‌తో షాడో సినిమాను తీశాడు. కరోనా కారణంగా ఆ సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోగా అప్పులపాలయ్యాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రవిగౌడ్ అనారోగ్యం బారినపడ్డాడు. 15 రోజుల క్రితం హైదరాబాద్‌లో అస్వస్థతకు గురికాగా, కుటుంబ సభ్యులు నిమ్స్ దవాఖానలో చేర్పించారు. సోమవారం బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. సినిమా రంగంలో ఎదుగుతున్నాడని గ్రామస్తులు భావించిన తరుణంలో రవిగౌడ్ మృతి బొప్పాపూర్‌లో తీవ్ర విషాదం మిగిల్చింది. రవిగౌడ్ అంత్యక్రియలను స్వగ్రామంలో జరిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

రవిగౌడ్(ఫైల్)

బీజేపీ రైతు వ్యతిరేకి

వేములవాడలో మోదీ దిష్టిబొమ్మ దహనం

వేములవాడ, ఫిబ్రవరి26: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై సీపీఐ నాయకులు మండిపడ్డారు. సోమవారం వేములవాడ పట్టణంలోని మూలవాగు వంతెనపై ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. 'బీజేపీ రైతు వ్యతిరేకి' అంటూ నినదించారు. దేశ రాజధానిలో రైతులు చేస్తున్న నిరసనను పట్టించుకోకపోగా వారిపై దాడులు చేయడం బాధాకరమని చెప్పారు. మోదీ పదేళ్లు పాలనలో ఉండి పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించలేదని, కానీ, కార్పొరేట్ రంగాలకే వత్తాసు పలుకుతున్నారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు ఆరోపించారు. నిరసనలో నాయకులు గాజుల పోశెట్టి, పెంట శ్రీనివాస్, మల్లయ్య, క్రాంతి, రమేశ్ తదితరులు ఉన్నారు.

ఉప సంఘం ఏర్పాటును స్వాగతిస్తున్నాం



మాట్లాడుతున్న టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగ